నేషనల్ముస్లిం వ్యూహం: మనం వేగాన్ని పెంచాల్సి ఉంది.

డాక్టర్. సయ్యద్జఫర్మహ్మద్, ప్రెసిడెంట్, జకత్ఫౌండేషన్ఆఫ్ఇండియా, న్యూఢిల్లీ.

info@zakatindia.org

పవిత్ర ఖురాన్(17.70)లో ప్రతి మానవుడు కూడా సమానమైన గౌరవంతో ఆశీర్వదించినట్లుగా భగవంతుడు పేర్కొన్నాడు. పరస్పర అభిజ్ఞానత మరియు కలుసుకునే సౌలభ్యం కొరకు ఆయన మానవజాతిని జాతులు మరియు తెగలుగా విభజించినట్లుగా ఆయన మరో చోట(49.13)వెల్లడిస్తారు. ఆ విధంగా భగవంతుని గుర్తింపు మరియు పోషణకు అనుగుణంగా గ్రూపులు మరియు వ్యక్తులు ఉనికి ఉంది. దాదాపుగా 12 ఛాప్టర్లలోని ఇతర అనేక శ్లోకాల్లో పేర్కొనబడ్డ దేవుని యొక్క చర్య, జ్ఞానం మరియు నిలకడ అనే సందేశాలను వ్యక్తిగతంగా మరియు సమాజం యొక్క అభివృద్ధి మరియు సంవృద్ధి కొరకు మనం గుర్తుంచుకోవచ్చు. వీటన్నింటినీ పేర్కొనడంతోపాటు దేవుడు అన్ని మానవజాతులతోపాటు సమస్త మానవుకోటి కల్యాణం కొరకు వీటిని ప్రకటించారు. షెడ్యూలు కులాలు మరియు ఇతర వెనకబడిన కులాలకు వ్యతిరేకంగా చోటుచేసుకుంటున్న సామాజిక వివక్షను రూపుమాపేందుకు ఈ పవిత్ర సందేశాన్ని ఎందుకు మనం ఉపయోగించుకోలేం?వారితోపాటు సాగుతూ, భారతదేశంలోని క్రైస్తవ మరియు ముస్లిం సమాజాల్లో అణగారిన వర్గాలకు సంయుక్తంగా న్యాయాన్ని అందించవచ్చు.

గడిచిన 65 సంవత్సరాల భారతీయ చరిత్రను, 1947లో స్వాతంత్ర్య సంపాదించుకున్నప్పటి నుంచి చూసుకున్నట్లయితే,ముస్లింలు పూర్తిగా వెనకబడి ఉన్నారు. ఇతర మతాల వారితో పోలిస్తే అన్ని విధాలా వారు వెనకబడి ఉన్నారు. సచార్కమిటీ మరియు మిశ్రా కమిషన్యొక్క నివేదికల్లో ఈ విషయాలు స్పష్టంగా పేర్కొనబడ్డాయి.ఈ రిపోర్టులు దిగువ పేర్కొన్న వెనకబాటు తనం కారకాలను ముందుకు తీసుకొచ్చాయి.

1)1950 నుంచి ముస్లింలు మరియు క్రైస్తవులు, కేంద్రం యొక్క ఎగ్జిక్యూటివ్ఆర్డర్ద్వారా షెడ్యూల్కులాల నిర్వచన నుంచి మినహాయించబడ్డారు, తద్వారా పార్లమెంట్, స్టేట్అసెంబ్లీల్లో 15శాతం సభ్యత్వం, గవర్నమెంట్ఆఫీసులు మరియు విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు నిరాకరించబడ్డాయి. 2. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, షెడ్యూలు కులాల వారి సంఖ్య గణనీయంగా లేనప్పటికీ కూడా అటువంటి నియోజకవర్గాలు ఎస్సి నియోజకవర్గాలుగా పేర్కొనబడ్డాయి.3. నేషనల్సెంటిమెంట్లో ఒక భాగంగా ముస్లిం వ్యతిరేక భావజాలం బాగావేళ్లూను కుంది. 4)అధికారంలో ఉన్న వర్గాలు సైతం, ఎంపిక చేసుకున్న కొంతమంది ముస్లింలకు కేవలం కొన్ని ముఖ్యమైన స్థానాలను కట్టబెట్టి, పెద్దమొత్తంలో ముస్లిం వర్గాల యొక్క హక్కులు నిరాకరించబడ్డాయి.

గడిచిన 65 సంవత్సరాల్లో, మొత్తం రాజకీయ చట్రం ముస్లింలను మబ్బును పెట్టి, వారి యొక్క ఉనికికి తూట్లు పొడుస్తూ వారిని ఒక విధమైన అనిశ్చితిలోనికి నెట్టివేసింది. లౌకిక శక్తులు, కమ్యూనిటీ యొక్క సంరక్షణ మరియు భద్రతకు భరోసా ఇవ్వకుండానే వారి వోట్లను కోరుతున్నాయి. ఈ ప్రక్రియలో భారతీయ ముస్లిం జాతీయులు విదేశీలుగా లేదా టెరర్రిస్టులుగా ముద్ర వేయడం అనేది రాజకీయ అధికార గణానికి ఒక ఫ్యాషన్గా మారిపోయింది.ముస్లిం యువతను దీర్ఘకాలం పాటు జైళ్లలో ఉంచడం వంటివి జరుగుతుంది. స్కూలు టెక్స్ట్పుస్తకాల్లో ముస్లింలను తక్కువ చేసి చూపించడం అనేది కూడా అండర్కరెంట్గా సాగిపోతోంది.

21వ శతాబ్దానికి చెందిన ముస్లిం మరియు క్రిస్టియన్ల మిత్రులపై భుజస్కందాలపై మోసేందుకు చాలా పెద్ద బాధ్యత ఉన్నది. వ్యతిరేక దృక్పథాలను సానుకూలంగా మార్చగల సంస్థాగత చొరవను మనం తీసుకోవాల్సి ఉంది. దీని కొరకు, మనం తగిన వ్యూహాన్ని అనుసరించాల్సి ఉంది.  2013లోను అది కూడా సమాచార హక్కు వచ్చిన తరువాత కూడా రాష్ట్రపతి యొక్క 1950నాటి షెడ్యూల్‌కులాల పేరా3ను జోడిరచడం వెనక చోటు చేసుకున్న పరిణామాలను ఇంత వరకు వెల్లడిరచడానికి నిరాకరిస్తోంది , రెండోది సచార్‌కమిటీ సిఫారసులను దీర్ఘకాలంలో అమలు చేయకుండా, ఆ సిఫారసులను బుట్టదాఖలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలను కొనసాగిస్తోంది. తాజాగా డిలిమిటేషన్‌కమిషన్‌ఏర్పాటు చేసి, ద్వారా, గణనీయంగా ముస్లిం జనాభా ఉన్న నియోజకవర్గాలను డి రీజర్వ్‌చేయడం ఎస్‌సిలతో కలిసి ఉన్న వీరిని ఎన్నికలపరంగా విడదీయడం జరిగింది.

మూడోది,పరిమిత కాంపిటేటివ్‌ఎగ్జామ్‌ద్వారా ఇండియన్‌పోలీస్‌సర్వీస్‌లోని అదనపు 1400 పోస్టుల భర్తీకి 2010లో జారీ చేసిన యాంటీ ముస్లిం నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఇంత వరకు ఉపసంహరించుకోలేదు.ఈ జాబితా ఇంకా పెద్దదే. జాతీయ రాజకీయ` ఎన్నికల చదరంగంలో, భారతదేశానికి చెందిన ముస్లింలు మరియు క్రైస్తవులు, గత 65 సంవత్సరాలుగా ఏ మాత్రం ప్రాముఖ్యత లేని పాదచారులుగా మిగిలి పోతున్నారు.శతాబ్దాల నుంచి పురోగతి తక్కువగా ఉన్న దీనికి మనం తప్పకుండా వేగాన్ని పెంచాల్సి ఉంది. భారతీయ సామాజిక, రాజకీయ వర్గాలు తీవ్రంగా విఫలమయ్యాయి మరియు తీవ్ర అవమానం మరియు వేదన మిగిల్చాయి. రాబోయే తరాల యొక్క సామాజికి జీవితాన్ని చిదిమేసే హక్కు మనకు లేదు. ఇప్పుడు కమ్యూనిటీల యొక్క వ్యూహాన్ని వేగవంతం చేయడానికి ఇది సరైన సమయం. జాతీయ చదరంగంలో పావులుగా మిగిలిపోవడం కంటే, చదరంగం బోర్డులో అనేక దిశల్లో కదలడం ద్వారా సర్వాధికారాలను కలిగి ఉండే రాణి పాత్రను మనం పోషించాల్సి ఉంటుంది.

1950లో మన రాజ్యం ముస్లింమేతర, క్రైస్తవేతర దళితపౌరుల కొరకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను కల్పించింది. ' తరువాత ' ఇతర వెనకబడిన కులాలు' పేరిట జనాభాలోని 42శాతం మందికి రిజర్వేషన్లు కల్పించింది.దేశ జనాభాలోని ఎంతో విలువైన ఈ విభాగం విద్యాపరంగా మరియు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడానికి ఇది దోహదపడిరదనే దానిలో ఎలాంటి సందేహం లేదు.అయితే సామాజికి స్థితికి సంబంధించి చాలా చిన్న పరిమాణంలో మాత్రమే మార్పు కనిపించింది.ఎస్‌సిలు మరిఉయ వోబిసిలు ఇప్పటికి కూడా అదే శతాబ్దాల నాటి పాత వివక్షకు గురవుతూనే ఉన్నారు. వారు ఇప్పుడు మానసిక వేదనతోను మరియు చిరాకు, లేమి మరియు తొలగింపు మరియు సామాజిక తిరస్కారం వంటి భావనలకు గురవుతున్నారు. సామాజిక చట్రంలోవారు దిగువ అంచున ఇరుక్కొని ఉన్నారు. నాన్‌ఎస్‌సి మరియు నాన్‌వోబిసిల యొక్క సామాజిక ఉన్నత వర్గాల భావనల్లో ఏది కూడా ఎసి/వోబిసి వర్గాలకు అనుకూలంగా లేదనేది నిష్టూర సత్యం. మార్పును తీసుకురావడం కోసం, మిలియన్ల కొలదీ జనాభా, వేల సంవత్సరాల నుంచి సంస్కృతిలో పాతుకుపోయిన మరియు వారి మత సాహిత్యం మరియు సంప్రదాయాల్లోని పాత భావనకు తిలోదకాలు ఇవ్వాల్సి ఉంది. 1950నాటి ఎస్సీల అనుకూల రాజ్యాంగ నిర్మాణం మరియు తరువాత మార్పులు,వ్యక్తుల యొక్క మనస్సుల్లో మార్పులు తీసుకురావడంలో విఫలం అయ్యాయి.దీని కొరకు మనం మొత్తం రాజ్యాంగం మరియు స్టేటస్‌బుక్, ఒక సినిమాల పని చేయకూడదు. ఎస్సీలు,ఎస్టీలు మరియు వోబిసీల్లో సృష్టించబడ్డ అటువంటి బాధాకరమైన గాయాలకు శూశ్రుత అందించేందుకు, 14 శతాబ్దాల క్రితం హీరా గృహల నుంచి దయ నుంచి మానత్వంగా తెలిసిన ఒక దేవ ప్రవర్తన ఉద్భవించాడు.గాయపడ్డ హృదయాలకు అతడు మానవత్వం అనే మందును పూశాడు మానసికంగా గాయపడ్డ మనస్సులపై కరుణను కురిపించాడు. బానిసత్వాన్ని రద్దు చేయాలని ప్రకటించాడు.

సామాజిక కలివిడితనాన్ని సమానత్వం ద్వారా సాధించవచ్చు. తోటి పౌరుల్లోసంతోషాన్ని నింపే విప్లవాన్ని మనం ఎందుకు తీసుకురాలేం? మనకు బహుమతిగా ఇవ్వబడ్డ ఔషధాన్ని ఎందుకు ఉపయోగించకూడదు? అల్లా ఊహించిన వాటిని సాకారం చేయడం కోసం మనం ఎందుకు ప్రయత్నించకూడదు.

నికల్‌కెసహారా సే జిస్‌నే రోమన్‌కి సుల్తానోంకో పలట్‌దియా

సునహేంయో కుడ్‌సియోన్‌సే మెయినే వోష

ఎడారుల్లో ఏర్పడ్డ సింహాలు రోమన్‌సామాజాన్ని కూలదోసి తమకు తాము శక్తిని పొందుతాయని దేవస్వరాలు పలికాయి.

ప్రాథమికంగా ఇస్లాం బోధిస్తున్న ప్రబోధాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలి మరియు ప్రశంసించాలి మరియు మనం దాన్ని వాస్తవికంగా అమలులోకి తీసుకురావాలి. ఈ ముఖ్యమైన విషయానికి సంబంధించి షెడ్యూల్‌కులాల నాయకుడు మిస్టర్‌ఉదిత్‌రాజ్‌ను నేను మాట్లాడాను. సంతోషించదగ్గ విషయం ఏమిటంటే, జస్టిస్‌మిశ్రా కమిషన్‌మరియు సచార్‌కమిటీ పేర్కొన్న 1950నాటి రాష్ట్రపతి యొక్క షెడ్యూల్‌కులాల ఆర్డర్‌నుంచి నిస్పృహాయమైన పేరా3ను రద్దు చేయాలి మరియు షెడ్యూలు కులాలను నిర్వచించడం కోసం నిర్ధిష్ట మతాలను ప్రాతిపదికగా తీసుకోవాలన్న కండిషన్‌ను తొలగించాలన్న దానికికూడా ఆయన పూర్తిగా అంగీకరించారు. ఆయన తన యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగాను వ్యక్తం చేశారు. 65 సంవత్సరాల నాటిమత పక్షపాతాన్ని నిర్మూలించేందుకు శాశ్వత భవిష్యత్‌రసవాదాన్ని ముస్లింలు ఎందుకు అనువర్తించరు. దీనికి సంబంధించి క్రైస్తవులు మరియు ఎస్‌టి నాయకులతో కూడా నేను మాట్లాడుతున్నాను. గత 65 సంవత్సరాలగా మతప్రాతిపదికన అణిచివేయడానికి సంబంధించి ముస్లింలకు ఎలాంటి అభిప్రాయాలయితే ఉన్నాయో, వారికి కూడా అటువంటి అభిప్రాయాలే ఉన్నాయి.మరియు వారు మన:పూర్వకంగా ఈ ప్రచారానానికి తమ మద్దతు తెలియజేశారు. 1950నాటి ఆదేశాల్లో పేరా3ను తొలగించినట్లయితే ముస్లిం, క్రైస్తవ నాయీలూ, కమ్మర్లు మరియు చెప్పులు కుట్టేవారు హిందు/సిఖ్/బౌద్ధ మతానికి చెందిన నాయీలు, కమ్మర్లు మరియు చెప్పులు కుట్టేవారు గత 65 సంవత్సరాలుగా ఎటువంటి హక్కులను అయితే అనుభవిస్తున్నారో, అటువంటి హక్కులను అనుభవించే అవకాశం ఉంటుంది. అంటే పార్లమెంట్, అసెంబ్లీలు, జిల్లా/తాలూకా పరిషత్తులు, పంచాయితీ సమితులు మరియు గ్రామ పంచాయితీల్లో రిజర్వ్‌చేయబడ్డ సీట్లలో పోటీ చేసి గెలిచే హక్కు వారికి ఉంటుంది. యుపిఎస్‌సి యొక్కసివిల్‌సర్వీస్‌ఎగ్జామ్స్‌ద్వారా ప్రతి సంవత్సరం చేసే ఎంపిక ద్వారా అధికారులు అయ్యే హక్కు వారికి ఉంటుంది. విద్యా సంస్థల్లో రిజర్వేషన్ల సీట్లను పొందేందుకు కూడా వారు అర్హత కలిగి ఉంటారు.

దీని కొరకు, భారతదేశ ముస్లింలు అయిన మనం, మెరుగైన మరియు నిజమైన ముస్లింలుగా మారాల్సి ఉంది. మనల్ని మనం పూర్తిగా పరివర్తన చేసుకోవాల్సి ఉంది. ఇది సాకారం కావడం కోసం మనం మానవ జాతి పురోగతికి చేయాల్సి చేయాలి. సంపూర్ణ మానవ జాతి సమానత్వం కోణంలో భగవంతుని ఆజ్ఞను అమలు చేయడనాఇకి పూర్తిగా ఉత్సాహంగా ముందుకు సాగాలి, దీని కోసం వివక్షకు గురవుతున్న మన ఎస్సీ మరియు వోబిసి సోదరులకు మనం స్నేహ హస్తం చాచాలి, మరియు శతాబ్దాలనాటి నుంచి సాగుతున్న వివక్షను పారదోలి, ఇతర ప్రతి మానవుడిలో వారి యొక్క గౌరవాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉన్నది. తద్వారా మనందరం కలిసి ముందుకు సాగవచ్చు. తద్వారా మనం యొక్క సమిష్ట

ఎలక్ట్రోరల్‌బలం(జనాభా లెక్కల ప్రకారం) అనేక రెట్లు పెరుగుతుంది, తద్వారా, ఎసి, ఎస్టి మరియు వోబిసిలను మనం గౌరవించాల్సి ఉంటుంది మరియు పవిత్ర ఖురాన్‌లో దేనినైతే సాధించాలని భగవంతుడు ఆదేశించాడో దాన్ని బలోపేతం చేయడానికి సంయుక్తంగా వ్యూహరచన చేయాల్సి ఉంటుంది.

రచయిత జకత్‌ఫౌండేషన్‌ఆఫ్‌ఇండియా యొక్క అధ్యక్షుడు

ఈమెయిల్:info@zakatindia.org